**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.06.08.2018.**

# ట్రాన్స్‌ఫార్మర్ ఎ.బి గైడ్స్ దొంగతనానికి పాల్పడిన పాత నేరస్థుడు అరెస్ట్

***అతని వద్దనుండి దొంగతనానికి పాల్పడిన చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులు, పాత నేరస్థుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.06.08.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, కృష్ణలంక, ఫైర్‌స్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్థుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ ఎ.బి గైడ్స్‌ను రెండు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో... విజయవాడ, పాయకాపురం, రాజీవ్ నగర్‌కు చెందిన 39 సంవత్సరాల పాత నేరస్థుడు చిన్న తనం నుండి చెడు వ్యసనాలకు అలవాటు పడి చిన్న చిన్న చిల్లర దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. ఇతను 2015-16 సంవత్సరంలో దొంగతనం కేసులలో అరెస్టు కాబడి జైలుకు వెళ్ళడం జరిగింది. బైయిల్‌పై బయటకు వచ్చిన నిందితుడు తన పాత నేర ప్రవృత్తిని మానక తన వ్యసనాలను తీర్చుకొను నిమిత్తం మరలా దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో ఇప్పటికి సుమారు మూడు రోజుల క్రితం మధ్యహ్నాం సమయంలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కె.సి పబ్లిక్ స్కూల్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ పైపు దగ్గర ఉన్న ఎ.బి గైడ్స్ రెండు దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.06.08.18న విజయవాడ, కృష్ణలంక ఫైర్‌స్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాత నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగతనానికి పాల్పడిన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--